ఆంధ్రభూమి వివిధవార్తాసంచిక

ఆదివారం 3-3-1968

ఓడిపోయిన మానవుడు

మనిషి ఆశాజీవి.

భవిష్యత్తుపై కలలు కనడంలో అందెవేసిన చేయిజానిది. గతం ఎలా వున్నా, అంతకుమించిన వర్తమానం ఎలా ఉన్నా, భవిష్యత్తు అన్నివిధాలా బాగా వుండాలనే ఆశాంత, బాగుంటుందనే ఆశాభావం అతనికొక ఆదరువు కల్పిస్తున్నది. నేడు కాకపోయినా రేపయినా ఇదుసులను గడిచి జానించిన పమ్మోదంతో జీవితం గడవగలుగుదునన్న విశ్వాసమే జానిని పురోగమన శీలినిగా రూపొందిస్తున్నది.

ఆ ఆస అడియాస అయినవాడు, ఆ పక్షుత్వం పమ్ము అయినవాడు మనిషికి

కథానిక

మిగిలేది నిరాశా దుఃఖాలు మాత్రమే మరి!

అనంతరామయ్యగారుఒకఉన్నతపాఠశాలలో తెలుగు పండితుడు. ఆయన భార్య పార్వతమ్మ ఉత్తమ ఇల్లాలుఅని పించుకుంది. భర్త మంచి పండితుడు, కవి కావడంవల్ల పార్వతమ్మకూడా శాస్త్రోక్తుల్లో పాండిత్యం అదీ అబ్బింది ఆయనవల్ల. ఆ దంపతులకు ఆరుగురు సంతానం. అంతా ఆడపిల్లలే! అబద్ధాలాడితే ఆడపిల్లలు పుడతారు అనే అపవాదు మన దేశంలోఉన్నా. అనంత రామయ్యగారిలాంటి వ్యక్తుల విషయంలో అది వర్తించదు. అనంత రామయ్యగారు ఎప్పుడూ ఎలాంటి పరిస్థితులలోను అబద్ధం ఆడి ఎరగరని, ఆడిన సందర్భాలు అరుదనీ, అవన్నీ సత్యహరిశ్చంద్రుడి దేవనీ ఆ ఊళ్లో తెలిసిన వాళ్ళందరూ చెప్పుకుంటారు; మెచ్చుకుంటారు! కెల్లిన శరీరం, నడిచి తిన వెరసిన విలువ, ముఖాన విభూతిరేఖలు, చందనపు బొట్టు, గోచిపోని కట్టిన నీరుజానిపంచ, పైన ఖద్దరుజాలువా మనిషినిచూస్తే వెంటనే అభిప్రాయం కలుగుతుంది. ఎవరికైనా. మరి అలాంటి సత్యవ్రతుడికి వరసగా ఆరడజనుమంది ఆడపిల్లలు పుట్టారంటే ఏమనుకోవాలి?

పొద్దుటినుంచి కడుపులో తిప్పుతున్నా మామూలు వేళకంటూ రిక్షా చేసుకోగలిగింది పార్వతమ్మ. రోజూ ఉరుకులూ, పరుగులూ పెట్టించే భర్త ఈవాళ ఇంతవరకూ విధివరంగా వదిలిలోపలికి రాలేదు. పనులన్నీ పూర్తి చేసుకొని పడుకుంటే తలుపు గడియవేసి వరండాలోకి వచ్చింది పార్వతమ్మ కడుపులో తిప్పడం కాస్త తగ్గింది.

అనంతరామయ్యగారు కాపీ గా కూర్చుని పేపరు చదువుకుంటున్నారు.

"వంటయింది... లేచి స్నానం. అవసానివ్వండి వేగిరం..."

"ఊం" అన్నారు అనంతరామయ్యగారు పేపరు చదువుతూనే.

"ఇవ్వాళ్ళ స్కూలుకు సెలవా ఏమిటండీ...? తీరిగా కూర్చొని పేపరు చూస్తున్నారు?" అనంతరామయ్యగారు పేపరు మడిచి పక్కనున్న టేబిల్ మీద పెట్టారు.

"అబ్బే... సెలవేదుకూ...?ఇవ్వాళ్టి పేపర్లో మన కేంద్ర ప్రభుత్వం వారు రూపొందించిన కుటుంబ నియంత్రణ పథకం గురించి వివరాలు ఉన్నాయి... అని చదువుతూఉంటే టైమే ఇట్టే గడిచిపోయింది... అదీగాక ఇవాళ జానకమ్మకోడలు బర్తకంగావుంది. పార్వతీ...ఇప్పుడు పైం ఎంతయిందో ఏమిటో...?" అంటూ కుర్చీలోంచి లేవబోతున్న భర్తతో అంది పార్వతమ్మ.

"పోనీ ఇవ్వాళ్టికి సెలవు పెట్టండి" అని.

"అంతేలే..." అన్నారు అనంత రామయ్యగారు తృప్తిగా. టేబిల్ మీద పెట్టిన పేపరు తీసికొని మళ్ళీ చదవటం మొదలు పెట్టేరు. అదిగమనించిన పార్వతమ్మ. "ఇవాళ ఇంట్లో పేరుంటారు గనక భోంచేసిన తర్వాత పాపకాళంగా చదువుకోవచ్చు. ముందుమీరు లేచి స్థానం అదీ కానివ్వండి. వాకు మళ్ళీ వాంతి అయితే ఓ గంటసేపు పడుకుంటేనే గాని తేరుకోను." అని అనగానే చదువుతున్న పేపరు మడిచి టేబిల్ మీద గిరవాటుగా పడేసి. "అయితే త్వరగా కాఫీ తీసుకు వస్తాను పార్వతీ." అంటూ పెరట్లోకి వెళ్లారు అనంత రామయ్యగారు.

అనంత రామయ్యగారు, పార్వతమ్మ ఒకేపారే భోజనానికి కూర్చున్నారు. పార్వతమ్మ ముందు భర్తకు కావలసిన వన్నీ అమర్చిపెట్టి, అన్నం వడ్డించి తదుపరి తాను వడ్డించుకున్నది. అన్నం తింటూ అనంతరామయ్యగారు మనవలు పెట్టారు: ఇంటికాకేమ పేరో చదివిన విషయం ఏమిటంటే-" అని అనంత రామయ్యగారు ఏదో చెప్పబోయాం డగానే పార్వతమ్మకు మరలా కడుపులో తిప్పడం ఆరంభమైంది. వగతిన్న పులుసు అన్నం అలాగే వదిలి లేచి పెరట్లోకి వెళ్ళి వాంతి చేసుకుంది.

"అబ్బ! ప్రతిసారి ఇంతే! ఇదొక అనవాయితీ అయింది...! ఒక శుభ్రపుత్రుడు. వంశోద్ధారకుడు పుడతాడు. సందేహంలేదు. పుత్రుడు కలిగాక మీ దాంపత్య జీవితం మరింత హాయిగా, ఆనందంగా సాగిపోతుంది. అని నిశ్చయంగా చెప్పారు.

ఈ సంగతి నీకు చెబితే ఆయన మళ్ళీ వ్యాం నీకు వాస్యంగా ఉంటుందేమోనని ఇంతకాలమూ నీకు చెప్పనే లేదు పార్వతి... చూడు! ఆడపిల్లలు వయసొచ్చాక వెళ్ళిళ్ళయి అత్తవారిళ్ళకు వెళ్ళిపోయే బాధేకదా ఎగ్జిస్టెంటియిలా? ఆ తర్వాత మనలను కనిపెట్టుకొని ఇంటపట్టున ఉండేవారెవరు చెప్పు? ఎంతమంది ఆడపిల్లలు ఉన్నా ఏం లాభం...? ఒక్క పుత్రుడు చాలడూ మనవంశాభివృద్ధికి, మనని ఉద్ధరించటానికీ, మన జీవితాలకు ఒక అర్థాన్నీ పరమార్థాన్నీ చూపటానికీ...?అందుకే కొడుకులు కావాలని కోరుకుంటాను ఇంతకూ నేను చెప్పవచ్చేదేమిటంటే-శాస్త్రిగారు చెప్పారు మగబిడ్డకలుగుతాడనే ఇన్నాళ్ళూ కలలుకంటూ వచ్చాను. నిజం చెప్పాలంటే ఇంతకాలమూ నేను ఆశలుతింటూ బతికి ఉన్నాను. పార్వతీ..." అని తన మనోభావాలను భార్యకు విడమర్చి చెప్పాడు అనంతరామయ్యగారు

కొన్ని క్షణాలు కడచి మధ్యాహ్ని నిశ్శబ్దం! అనంతరం అనంత రామయ్యగారే అన్నారు పిలిచి?

"పార్వతీ! యీపారి మనకు మొగపిల్లవాడే! ప్రసాదిస్తాడు భగవంతుడు ఒక వేళ ఖర్మంచాలక ఆడపిల్లే పుడితే జీవిత పోరాటంలో నేను చిత్తుగా ఓడిపోయినట్లే పార్వతీ.....!" అని.

భర్తనోటినుంచి వెలువడిన బక్కోక్క మాటకీ పార్వతమ్మ పెదవులు రవరవలాడి పోయాయి. హృదయం ద్రవించి కళ్ళనుండి స్రవించింది.

"మనవు వేడవకూడదు పార్వతీ!... గర్భిణీ స్త్రీలు పాద్యమైనంత వరకూ ప్రశాంతంగా, సంతోషంగా ఉండాలి..." అని చెప్పా ఆమె కన్నీళ్ళు తుడిచి ఆప్యాయంగా తల నిమురుతూ ఆమెను దగ్గరకు తీసుకున్నారు అనంత రామయ్యగారు.

ఒకానొక మధుర భావనతో ఆ భార్యాభర్తలు పరవశించి పోయారు కొన్ని క్షణాలు.

రోజులు దొర్లిపోతున్నాయి. పార్వతమ్మకు నవమాసాలు నిండాయి ఉన్నట్టుండి ఓరోజు ఆమెకు విడ్డ నొప్పులు ఆరంభమైనాయి. వెంటనే ఆమెను కారులో మెటర్నిటీ హోమ్‌కు తీసుకు

(మిగతా 4వ పేజీలో

మందపాటి శేషమోహనరావు

డాక్టరు, తలతిరగటం! యీ పారి కాన్పులో బాధాపాణం పోయేట్టేవుంది చూస్తే... అనుకొని వీరికి అనంత రామయ్యగారి అన్నం సహించలేదు. కంచంలో చేయి కడుక్కుని లేచి పెరట్లోకి వెళ్ళి పార్వతమ్మను చెయ్యిపట్టుకుని లోపలికి తీసుకొనివచ్చి మంచం మీద పరుండ జేశారు.

తేనే, బక్కాయిరసం కాగాక కాస్తా తీరుకున్నదిపార్వతమ్మ.ఆమె కళ్ళలోనీరు తిరిగినాయి. అది గమనించిన అనంత రామయ్య భార్యచెంత కూర్చుని అన్నారు:

"యీ పారికి కాస్త ఓర్పు కోపార్వతీ... ఈ కాన్పులో అఖరు...? యీ పారికూడా ఆడపిల్లేపుట్టితా లేక మన అదృష్టంకొద్దీ మొగబిడ్డ కలిగినా సరే ఇక మనకు పిల్లలు పుట్టకుండా..."

"చాలెండి! ఎవరయినా వింటే నవ్విపోతారు! మీకు నేను క్రిందటి సంవత్సరమే చెప్పాను—ఈ జన్మలో మనకు మొగబిడ్డ అంటూ పుడతాడనే ఆశ పాకులేదండి. అరు కార్పులలో నాలుగు పడలిపోయిందండి ఇంకమనకుసంతానం కలక్కుండా వేరే ఏ ఉపాయం ఆలోచించండి అని. మీరు బానాలోచించేగా మీమతమే మీది, రేటుమతం! బానమను మండిపోతున్నది..."

పార్వతమ్మ హృదయంలో అగ్రహావేశనాలు తరంగోన్నతం అవుతున్నాయి. గుండెలు దడదడ కొట్టుకోసాగాయి. పెదవులు రణపాగాయి ముఖమీద చిరుదెబ్బ పోసింది.

భార్య అన్న మాటలకు స్తంభించిపోయారు అనంతరామయ్యగారు. పాతిక సంవత్సరాల తమ దాంపత్య జీవితంలో ఏనాడూ భార్యకు తనమీద కోపం అంటూరాలేదు. ఆమెకు కోపం తెప్పించాలని తాను వ్యర్థ ప్రయత్నాలు చేశాడు. ఆమె శాంత స్వభావం,సర్దుకుపోయేతత్వం, అణకువ తనను ముగ్ధుణ్ణి చేసేవి.

"వివాహమనగా రెండువ్యక్తిత్వాల పెరుగుదలకాదు. రెండు మనసుల కలయిక...అని ఓసారి ఏదో సందర్భంలో ఆమె తనతో అన్నప్పుడు ఆమె మాటలకు తను మురిసి మూర్ఛపోయాడు.

"ఈ కాలపు భార్యల్లా కాకుండా భార్యకుభర్తే భగవంతుడు అనినమ్మిన ఉత్తమ సాధ్వి సాధ్వి భార్య అనుకొని తనలో తాను గర్వపడుతూ ఉంటారు అనంతరామయ్యగారు. ఆ గర్వం ఇపుడు ఆయన మనసును కలగించి వేసింది. కలిగినమనసు కన్నిరై ముసలితనానికి చిహ్నంగా వడితలువడ్డ బుగ్గలమీదనుండి జారిపోయింది.

పై మీది కండువాతో కళ్ళుతుడుచుకుంటూ బరబరాయిన గొంతుకతో అన్నారు. అనంతరామయ్యగారు;

"చూడు పార్వతి నీతో విషయం చెప్పాలి...నరసారావుపేట్ర అవేకగొప్ప జ్యోతిష్కుడు ఉన్నాడు. ఆయన మా స్కూల్లోనే ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. లలిత (అనంత రామయ్యగారి మూడో అమ్మాయి) కాలినప్పుడు ఓ పాడు జాతకం తీసికొని ఆయన ఇంటికి వెళ్లాను. జాతకం ఆయన చేతిలోపెట్టి మనకు మగబిడ్డ కలిగే అదృష్టం అసలు వుందో లేదో ఖచ్చితంగా చెప్పమని అడిగాను ఆయన నవ్వి అలాగేనన్నారు. నన్ను కూర్చోమని జాతకం పరిశీలించటం మొదలు పెట్టారు, ఓ గంట అయిన తర్వాత ఆయన తృప్తిగా నిట్టూర్చి, మీకు ఇంకా ముగురు ఆడపిల్లలు కలుగుతారు. ఒక పుత్రుడు. వంశోద్ధారకుడు పుడతాడు. సందేహంలేదు. పుత్రుడు కలిగాక మీ దాంపత్య జీవితం మరింత హాయిగా, ఆనందంగా సాగిపోతుంది. అని నిశ్చయంగా చెప్పారు.

ఈ సంగతి నీకు చెబితే ఆయన మళ్ళీ వ్యాం నీకు వాస్యంగా ఉంటుందేమోనని ఇంతకాలమూ నీకు చెప్పనే లేదు పార్వతి... చూడు! ఆడపిల్లలు వయసొచ్చాక వెళ్ళిళ్ళయి అత్తవారిళ్ళకు వెళ్ళిపోయే బాధేకదా ఎగ్జిస్టెంటియిలా? ఆ తర్వాత మనలను కనిపెట్టుకొని ఇంటపట్టున ఉండేవారెవరు చెప్పు? ఎంతమంది ఆడపిల్లలు ఉన్నా ఏం లాభం...? ఒక్క పుత్రుడు చాలడూ మనవంశాభివృద్ధికి, మనని ఉద్ధరించటానికీ, మన జీవితాలకు ఒక అర్థాన్నీ పరమార్థాన్నీ చూపటానికీ...?అందుకే కొడుకులు కావాలని కోరుకుంటాను ఇంతకూ నేను చెప్పవచ్చేదేమిటంటే-శాస్త్రిగారు చెప్పారు మగబిడ్డకలుగుతాడనే ఇన్నాళ్ళూ కలలుకంటూ వచ్చాను. నిజం చెప్పాలంటే ఇంతకాలమూ నేను ఆశలుతింటూ బతికి ఉన్నాను. పార్వతి..." అని తన మనోభావాలను భార్యకు విడమర్చి చెప్పాడు అనంతరామయ్యగారు

కొన్ని క్షణాలు కడచి మధ్యాహ్ని నిశ్శబ్దం! అనంతరం అనంత రామయ్యగారే అన్నారు పిలిచి?

"పార్వతి! యీపారి మనకు మొగపిల్లవాడే! ప్రసాదిస్తాడు భగవంతుడు ఒక వేళ ఖర్మంచాలక ఆడపిల్లే పుడితే జీవిత పోరాటంలో నేను చిత్తుగా ఓడిపోయినట్లే పార్వతి.....!" అని.

భర్తనోటినుంచి వెలువడిన బక్కోక్క మాటకీ పార్వతమ్మ పెదవులు రవరవలాడి పోయాయి. హృదయం ద్రవించి కళ్ళనుండి స్రవించింది.

"మనవు వేడవకూడదు పార్వతీ!... గర్భిణీ స్త్రీలు పాద్యమైనంత వరకూ ప్రశాంతంగా, సంతోషంగా ఉండాలి..." అని చెప్పా ఆమె కన్నీళ్ళు తుడిచి ఆప్యాయంగా తల నిమురుతూ ఆమెను దగ్గరకు తీసుకున్నారు అనంత రామయ్యగారు.

ఒకానొక మధుర భావనతో ఆ భార్యాభర్తలు పరవశించి పోయారు కొన్ని క్షణాలు.

రోజులు దొర్లిపోతున్నాయి. పార్వతమ్మకు నవమాసాలు నిండాయి ఉన్నట్టుండి ఓరోజు ఆమెకు విడ్డ నొప్పులు ఆరంభమైనాయి. వెంటనే ఆమెను కారులో మెటర్నిటీ హోమ్‌కు తీసుకు

(మిగతా 4వ పేజీలో

అనుసంధాన భాషా సమస్యపై వివాదము

స్వాతంత్ర్యోద్యమ పరిణామం నకు పూర్వము కొన్ని దశాబ్దముల నుండియే. మన రాష్ట్రభాష నేమనలో లాంగ్వేజ్ ఎట్టిదై యుండవలయునని తర్జనభర్జనలు జరుగుచు వచ్చినవి. అది హిందూస్తానీయా లేక హిందీయా అని వాదోపవాదములు జరిగినవి. చేశారు దేనను. దానికొక స్వంతభాష యుండవలయునుగదా!

ఫిబ్రవరి 1965లో ప్రకటింపబడిన 1961 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారము భారతదేశపు 882.26 మిల్యనుల (ముప్పయినిమిదికోట్ల ఇరవై రెండు లక్షల అరువది వేలు)— ఇప్పుడు దాదాపు 61 కోటు పెరిగినది—జనాభాలో 188-48 మిల్యనుల జనాభాకు మాతృభాష హిందీ. అనగా 53 శాతమన్నమాట—ఇందులో 9 కోటి మిల్యనుల మాతృభాష ఉర్దూ నను వారు హిందీ మాటాడగలరు—

జనాభా లెక్కలిట్లున్నవి:—

హిందీ మాటాడువారు.		
188-48	మిల్యను	
37-66	"	తెలుగు "
88-48	"	కె. రాములి "
33-28	"	మహారాష్ట్రములో "
30-36	"	తమిళము "
22-82	"	ఉర్దు "
20-80	"	గుజరాతీ "
17-41	"	కన్నడము "
17-01	"	మలయాళము "
15-70	"	ఒరియా "
10-95	"	పంజాబీ "
1-95	"	కాశ్మీరి "

ఇందులో 2544 గురి మాతృభాష సంస్కృతము-అస్సామి భాషాలెక్కలు తెలియరాలేదు. వీరు దాదాపు 50 లక్షలకుపైగా నుందురు. మిగతవారు అంగో ఇండియనులు; ఇండియన్ క్రిస్టియనులుందురు.

జనాభా సంఖ్యాకులకు మాతృభాష యగు హిందీకి రాష్ట్రభాష లేక అధికార భాషా ప్రముఖత నిచ్చుటలో అసమంజసమేమున్నది? ఇతర అల్పసంఖ్యాకులు, తమ మాతృభాషలను పోషించుకొనుచు, పొరుగు రాష్ట్రములతో హిందీని జాతీయము చేసికొనలేరా? ప్రాంతీయభాషలకు రాజ్యాంగములో ప్రాధాన్యత, ప్రభుత్వ ప్రోత్సాహం ముండియేయున్నది. విశ్వవిద్యాలయములలో ప్రాంతీయభాష బోధనా భాషగాకుండవలయునని ఇప్పుడు ప్రతిపాదనలున్నవి. ఇక్కడ ఇందులో పాధక బాధకములు లేకపోలేదు. పైగా దీనికి కొంతకాలమవసరము.

తర్కవితర్కములు. వాగ్వివాదములు కొనుడిగానే హిందీ అధికార భాషగా ఇపుడు అంగీకరింపబడినది. హిందుస్తానీ బజారీ భాషగా ప్రలోపివేయబడినది

1918 తరువాత హిందీ ప్రచార మునకై గాంధీమహాత్ముడు "రాష్ట్రభాషా ప్రచార సమితి" స్థాపించిన అంతకు ఎనిమిది సంవత్సరములు పూర్వమే. 1910లో మదన మోహన మాలవ్యా, పురుషోత్తం దాసటాండన్ ప్రభృతులు, అలహాబాదులో "హిందీ సాహిత్య సమ్మేళనము" స్థాపించి యుండిరి.

కె. రాములు

సాహిత్య సమ్మేళనము" స్థాపించి యుండిరి.

మహాత్ముని జాయకత్వమున "దక్షిణ భారత హిందీ ప్రచారసభ" నెలకొల్పబడినది. తెలుగు, తమిళము, కన్నడం, మలయాళము మాతృభాష గలవారు అందరూ హిందీ నేర్చుకొనిరి.

సరారీ పనులు మరియు నెహ్రూ గారల దక్షతత్వమున పట్టాభి సీతారామయ్య (ఆంధ్ర), కృపలాని (సింధ్), శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ (బెంగాలీ), బక్షీ కేశ్ దాస్ (పంజాబ్), కాకా సాహెబ్ గాడ్గిల్ (మహారాష్ట్ర)గారల సహాయ సహకారాలతో అధికార భాషా మాతృతులు రూపొందింపబడినవి. భారత రాజ్యాంగమును రచించు నప్పుడు 1958లో 7వ చట్టముద్వారా హిందీ అధికారభాషగా ఎన్నుకొనబడినది. దీనిని అమలులో పెట్టుటకు ఇవ్వబడిన 15 సంవత్సరముల గడువు పూర్తియగుటచే 26వ జనవరి 1965 జనవరి నుంచి హిందీ అధికార భాషగా భారతప్రభుత్వం ప్రకటించినది.

ఏ భాషనైనను దేశము యొక్క సామాన్యభాషగా — దానిని రాష్ట్రభాషయనుడు, అధికార భాషయనుడు-అంగీకరింపబడుటకు, అదిఎక్కువమందిచే మాటాడబడి వాయుతకు అనుకూలమై ప్రాచీన ఆధునిక ప్రపంచభావములను వ్యక్తపరచగలది. మన ప్రాచీనసంస్కృతికి నిన్నిహితముగామండునదై యుండవలయును.

తెలుగు మరాఠీ గుజరాతీ తెలుగు కన్నడము, తమిళము, మలయాళము మొదలగు ప్రాంతీయ భాషలు. భాషా దృష్ట్యా హిందీతో సులభతరగుచున్నవి. బహుళ అధిగమించుచున్న వేమో! కాని ఇచట సంఖ్యాబలముబట్టి హిందీకి ఒక పాక్కు కలుగుచున్నది.

హిందీ వ్యుత్పత్తి వికాసము

అన్ని ప్రాచీన ప్రాదేశిక భాషలకు సంస్కృతము మాతృక ఋగ్వేదమునకు పూర్వము భరతఖండములో నున్న భాషయేమో పరిగా తెలియదు.

వేదకాలపు సంస్కృత భాష అవిరళము; సాంద్రము మొదలు అది మౌఖికముగానుండి కొంతకాలము కదిలి క్రమపూర్వకమై, వ్యాకరణబద్ధమై సంస్కరింపబడినది. వేదములలోనున్న సంస్కృతభాష. రామాయణ మహాభారతవీరకావ్యములలోగల సంస్కృత భాషకు భిన్నము-సంస్కరణానంతరం వైదికభాషయొక్క స్వాభావిక ప్రవాహమూ, సంస్కృతము లేక ప్రాకృతము నుండి అనేక స్థానిక భాషలు రూపొందినవి. అనగా, అవి యన్నియుఅపభ్రంశ రూపములని తెలియుచున్నది.

హిందీభాష ప్రస్తుత రూపముపొందుటకు పూర్వము దానిపూర్వ చరిత్రకు కొంత తెలిసికొందము.

ఢిల్లీ చివరి హిందూరాజగు పృథ్వీరాజుకు సమకాలికుడైన 'చాంద్' ప్రాసిన ఒక నీరసకావ్యములో హిందీ ప్రారంభమగుచున్నదని. హిందీ భాషా పితామహుడగు శ్రీ ధీరేంద్రవర్మగారియభిప్రాయము.

19వ శతాబ్దపు మధ్య కాలమునకు కొంత తరువాత పార్సీ ప్రజ్ (ప్రజ)

(మిగతా 4వ పేజీలో

సామాన్య ప్రజలకు అంతు చిక్కని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

వైనకటికి ఒక వివాహంలో పురోహితుడు నరునికి అరుంధతి నక్షత్రం చూపించలేకే అది కనబడటంలేదుగాని అరుదేల అప్పు కనపడుతుందని అన్నాడని మన తెనుగు సామెత.

అలాగే మన ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి అయిన శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సజావుగానే వుందని చెప్పలేకే ప్రభుత్వం వారు మాత్రం ఆదేమిటో మాకు తెలియదుగాని అరువందల కోట్లరూపాయల అప్పుమాత్రం కనపడుతుందనిఅన్నారు.

ఇంత అప్పువున్నా కూడా ముఖ్యమంత్రి నిశ్చింతగా నిద్రపోతున్నారంటే ఆయన చేతి చాలమందికి అమాయ కలగవచ్చునేమో.

త్వరలోనే ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తామని కూడా ముఖ్యమంత్రి పోమీ

వి. హనుమంతరావు

ఇస్తున్నారంటే, ఆయన మనసులో ఏముందో, ఏ పుట్టలోంచి ఏపాము బయటకు తిస్తారో తెలియదుగాని అది తెలిసే వరకు ఆయనకున్నంత భరోసా ప్రభుత్వానికు సామాన్య ప్రజలకు ఉండకపోవటం అవసరం కాదు.

మన ప్రణాళిక కేటాయింపులు మూడవ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో 108 కోటుండగా, 66-67లో 93-40 కోట్లు 67-68లో 74-87 కోటుకు (ఇది ఎవరించిన అంచనాల ప్రకారం 71-15 కోట్లు) తగ్గి వచ్చే సంవత్సరంలో 55 కోట్లకు మించదని తెలిసిన తర్వాత కూడా ఇంకా భరోసాగా పుండటం సామాన్యుల కపాధ్యమైన పని.

రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు 1950 60లో 184-59 కోట్ల నుంచి 1975-80లో 605.44 కోట్లకు పెరికుంటా ఎలా వుండగలుగుతారు? ఈ మొత్తంలోకేంద్రప్రభుత్వానికే 488.61 కోట్ల రూపాయలకి రుణ పడి వుండగా ప్రతి సంవత్సరం ఏదో పేరుతో కేంద్రాన్నించి ఎంత రుణ సహాయం వస్తుందో, దాన్ని మించి అప్పులు పాయి చాలు చెలించుకోవల్సిన పరిస్థితి వర్షదిన తర్వాత. అప్పులుచేసి అప్పు తీర్చవ్వన గతి పట్టిన తర్వాత ఛాతి తిరుచుకొని ఎలా తిరగ గలం?

ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో నిద్య తర్వాత పెద కేటాయింపు వ్యవసాయానికి, పరిశ్రమలకు, విద్యుచ్ఛక్తికి నిటిపారుదల పథకాలకుగాక కేవలం పట్టీల చెల్లింపులోసం (81 కోట్లు)అయినపుడు గొంతుతడి ఆరిపోతూంటంలో ఆశ్చర్యపడవాల్సిన పని ఏమి వుంది?

మనం తెచ్చే అప్పులన్నీ ఆస్తులు సమకూరుచుకోవటానికే కాబట్టి అప్పులు పెరిగిపోతున్నా ఫర్వాలేదని భరోసాగా వుండామనుకొంటే, అలా పర్యాటుచేసుకొంటున్న ఆస్థిలపై నఖర్చు (పెట్టుబడి ఖాతా కింద ఖర్చు) 1965-66లో 68.67 కోట్లు, 66-67లో 60.90 కోట్లు, 67-68లో 68.93 కోట్లు, ప్రస్తుత బడ్జెట్‌లో 38.68 కోట్లకు దిగజారిపోతూంటే మనోధైర్యం దిగజారకుండా ఎలా వుంటుంది?

ఇవన్నీ దివాళాకోరు ఆర్థిక విధానాలకు చాలయినాగా. ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డిగారు అంతా సజావుగావుందని త్వరలోనే పరిస్థితి మెరుగవుతుందని భరోసాయిస్తున్నారంటే ఆయన మనసులో ఏదో ప్రహ్మాండమైన ప్లానువుండి వుండాలి.

ఇది మద్యనిషేధం రద్దుకాదుకదా అనే మాచనలు లేకపోలేదు. ఈ నిషేధం రద్దుకావాలని యీ సమావేశంలో మాట్లాడినంతమంది కాంగ్రెసు సభ్యులు మరే సమావేశంలోనూ మాట్లాడలేదు. మీరు రద్దుచేయటానికి చేసామని ఒక సభ్యుడు అనేశారు. నిషేధాన్ని అమలు జరపటం అసాధ్యమని. ఈ నిషేధం వలన మన పాత నియమాలు మంటగలిసి పోయాయని మరో కాంగ్రెసు సభ్యుడన్నాడు. కాంగ్రెసు అధ్యక్షుని రాష్ట్రంలోనే నిషేధం రద్దుచేయగా మన మెడకు మడికట్టుకొని కూర్చోవాలి అంటూ ఇంకో కాంగ్రెసు సభ్యుడు నిర్మొహమాటంగా అడిగాడు. ఇంతమంది అంత నిర్భయంగా. ఖండితంగా మాట్లాడుతున్నారంటే దానివెనుక ఏదోధైర్యం వుండివుండాలి. మేముఎట్లాగూ నిషేధం రద్దుచేస్తున్నాం కాబట్టి యిష్టంవచ్చినట్లు మాట్లాడటానికి లైసెన్సు యిచ్చి వుండాలి.

ఆర్థిక పరిస్థితి మరింత కష్టమైనపుడు ప్రణాళికకు కావల్సిన వనరులు ప్రణాళిక పథకం కావలసినంత మోతాదులో ఇవ్వనని భీష్మించుకొని కూర్చొన్న పరిస్థితులలో ఈ రద్దు తప్ప ముఖ్యమంత్రికి కూడా మరోమార్గం ఉన్నట్లు లేదు. బహుశా వచ్చే సమావేశంలో రద్దుచేయి వచ్చునని లాబీవర్గాల్లో వినవచ్చింది.

కేంద్ర ప్రభుత్వ అసహాయ వైఖరి, ప్రాంతీయ అసమానతల పెరుగుదల గురించి ప్రభుత్వంయొక్క వ్యతిరేకతను ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఎప్పుడో ఎన్నికలముందే ఈ విషయాన్ని తేగేసి చెప్పారు. హెచ్చరించారు. ఆహెచ్చరికలనే ప్రతిసంవత్సరంచేయాల్సి వస్తూందంటే కేంద్రానికి చిమకుట్టినట్లు కూడాలేదని స్పష్టమవుతుంది. అసలే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంలోనలుకు బడివుంటే కచామనవసరం కావటానికి ఏదైనచేయటం జరిగింది. వాళ్ళుమనకు కావల్సిన పనోయంచెయ్యకపోతే మనం బియ్యం ఎందుకు పంపాలి అని అన్నవారూ లేకపోలేదు.

ఈ అసమానతలమధ్యచేరు ప్రణాళికల కాలంలో తొలగించకపోతే అందోళన చెలరేగుతుంది. కుదరనిముఖ్య

(మిగతా 4వ పేజీలో

ఇప్పుడు పెచ్చు గుణకారిగా చేయబడింది
పురాతనమైన పేరుగాంచిన
అసమాన్య పానీయం
శిలాప్రవంగ్ (ముత్యములు తేర్పబడినది)
చల్లనిది, ఉపశమనకారి, శక్తిప్రదాయిని
ప్రఖ్యాతిగాంచిన దూతపాపేశ్వర్ కొదమ శిలాప్రవంగ్‌లో యిప్పుడు సరియైన పాళ్లలో ముత్య భస్మము చేర్పబడినది. అందువలన, అది హెచ్చు గుణమును తెలిగిస్తుంది.
పెద్ద కెమిస్టులు మరియు డ్రగ్గిస్టుల వద్ద అన్ని చోట్లా లభిస్తోంది.
దూతపేశ్వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
వస్త్రాల్ - బొంబాయి
భారతదేశమంతటా డీలర్లు కలరు
బ్రాంచీలు మరియు డిపోలుగల చోట్లు:- బొంబాయి. గిర్‌గామ్. కలకత్తా. పాటిపూర. జబల్‌పూర్. ఢిల్లీ. ఇందోర్. హైదరాబాదు. పూనా. కొల్హాపూర్. హుబ్లీ. బెంగుళూరు
SHILAPRAVANG
STUDIA 7/66

ఆనందమైన జీవితం ఎక్కడ వున్నదో అక్కడ
ట్రిపుల్ క్రాన్ గ్రేప్ బ్రాండీగలదు
పరిపక్వమైన పండ్లతో తయారుచేసిన మధురపానీయం
మా ఉత్పత్తులు112 సంవత్సరాలుపైగా అనుభవం పొందియున్నవి
మోహన్ మీకిన్ బ్రేవరీస్ లిమిటెడ్
స్థాపితం: 1855
మోహన్‌నగర్ - సోలన్ - లక్నో - కాన్పూర్

అనుసంధాన భాషా సమస్యపై వివాదము

(8వ పేజీ తరువాయి)

భాషలను అనువదించి, దాని కెట్టి వేరిడ వలయునను మీమాంస బయలుదేరినది.

"భాష-హిందీ-హిందీ-హిందుస్తానీ జబానెదహల్వి-ఖడీబోలి-మధ్య ప్రదేశ్ కీబోలి-జబానె ఉర్దూ-ఎ-మొఅల్లా-ఉర్దూ" వీనిలో ఎన్నికకు దగినదేది? ఈ ప్రశ్న కలకత్తా పోర్టు విల్యంకాలేజీలో 'జాన్ బోత్విక్ గిల్క్రిస్' ప్రతిపాదన పై ఉద్భవించినది. వీనిలో కొన్ని వాగ్రూపము లైనను, 19వ శతాబ్దమునకు పూర్వపువే. ఖడీబోలికి బదులు హిందుస్తానీ అను పదము వాడబడినది. చాలమంది దీనిని ఉర్దూకు ప్రత్యామ్నాయ పదముగా ఉపయోగించి యున్నారు. కొందదు వర్తమాన కాలపు హిందీకి బదులుగా ఉపయోగించినారు. ఇట్లు, ఉర్దూ-హిందీ, హిందుస్తానీకి ఒక ఉమ్మడి పునాది యైనది.

హిందుస్తాని లేక ఖడీబోలి నూతన హిందూర్యుల వివిధ భాషాశాఖలనుండి రూపొందినది. 10వ శతాబ్దమునుండి గంగోయిరి పరగను స్థానమున వాడుక యందుండెను. 12-వ శతాబ్దమున ముస్లింలు ఢిల్లీ ప్రాంతములో స్థిరపడి పోయినప్పుడువా, గూఢమైన ఈభాషను అవలంబించిరి. ముస్లింల భాషా పద సంపర్కముతో ఖడీబోలిలో కొంత మార్పుకలిగి సాహిత్యరూపము దాల్చినది.

హిందీ లేక హిందీ; ఈ పదము ఇండియాలో ముస్లింల సంపర్కముతో ప్రారంభమై క్రమేణ హిందూర్యుల స్థానిక భాష అయినది. లాహోరు, ఢిల్లీ ప్రాంతములలో స్థిరపడినప్పుడు ముస్లిములు దీనినే వాడుచున్నట్లు ఈ క్రిందినిదర్శనములు తెలుపుచున్నవి:—

ఖాజా మసూద్ సల్మాన్ దీవాన్ (పద్యకావ్యము) హిందీలో వానినట్లు మొహమ్మద్ బాఫి 1928లో సంకలనం చేసిన తన ఖండకావ్య సంపుటములో పేర్కొనియున్నాడు.

అలాఉద్దీన్ ఖిల్జీ రాజ్యకాలమున (1295-1315) ఫఖ్రుద్దీన్ ముబారక్ గజ్నుని ఒక నిఘంటువుకూర్చి అందులో పార్సీ పదములకు సమానములైన హిందీ పదముల కొందు పరచినాడు.

అమీర్ ఖుస్రూ (14వ శతాబ్దము) హిందీ-హిందీ పదముల వాడినాడు ఇతడే హిందీ వ్రాసిన ప్రథమ ముస్లిం అని ప్రతితి.

పామీరాన్లిషమ్యుల్ ఉసూల్ (15వ శతాబ్దము) తన రచనలను "హిందీ" అన్నాడు.

బీజాపూరు సుల్తాను రెండవ ఆలీ ఆదిల్ షా దర్బారులో "నుస్రాతి" అను కవి (1656-73) హిందీ కవితను గురించి ప్రస్తావించియున్నాడు.

మొగలు చక్రవర్తుల కాలములో ఢిల్లీ కవులు తాము ప్రయోగించిన భాషను హిందీ అన్నారు. ఇది పద్య కవులలో గాలిబ్ కాలమువరకు, గద్యములో షాహతీమ్ కాలము మండి పరీ సయ్యద్ అహ్మద్ ఖాన్ కాలము వరకు జరుగుచూ వచ్చినది.

హిందీ పదముల యొక్క రెండవ ప్రయోగములో నూతనహిందూర్యుల అనేక భాషలు చేరియున్నవి. ఈ వివిధ రూపములలో నున్న హిందీ. పశ్చిమమున పరీ హిందీ మధ్యరేఖ నుండి తూర్పున వారణాసి మధ్యరేఖ వరకు; ఉత్తరమున హిమాలయా ప్రాంతమున నుండి, దక్షిణమున నర్మదా చిలికగట్టు వరకు వ్యాపించియుండెను. ఇవి ప్రాచీన మధ్యదేశము, ప్రాచీన ఉత్తర దక్షిణ కోసల దేశపు స్థానిక భాషలై యుండెను. ఇవి ఫాక్-పశ్చిమ హిందీ అని రెండు భాగములు - వీనిలో ఈ క్రింది ఎనిమిది భాషలుచేరి యుండెను.

1. బుందేలీ 2. ఖన్నౌజీ 3. బ్రిజ్ భాష 4. బంగ్రు 5. హిందుస్తానీ లేక ఖడీబోలి లేక దహల్వి 6. అవధి 7. బఘేలీ 8. ఛత్తీస్‌గఢి - కొందరు దీనికి 1. రాజస్థానీ 2. మాగహి 3. భోజ్పూరీ 4. మైథిలినిచేర్చి యున్నారు. ఇట్లు, ఉత్తర హిందుస్థానములో నున్న అన్ని స్థానిక భాషలు హిందీలో చేరియున్నవి.

మూడవ ప్రయోగము- ఇప్పటి హిందీ హిందుస్తానీ లేక ఖడీబోలి లేక హిందీ అనబడు వాఙ్గూఢ భాషలకు లిఖితరూపమే శబ్దోచ్చారణ, శబ్దోత్పత్తి విషయమున ఇది 'ఉర్దూ'ను బోలి యున్నది.

ఈ సందర్భమున మనకు హిందీ భాషా శాలనుకు సంబంధించిన మరి కొన్ని విషయములు తెలియవచ్చు చున్నవి:—

మాగహి—ఇది 8వ శతాబ్దమున తూర్పు హిందూర్యుల భాషకు చెందినది.

రాజస్థానీ—ఇది పశ్చిమ హిందూర్యుల భాషకు సంబంధించినది, 12వ శతాబ్దమునుండి 19వ శతాబ్దమువరకు సాహిత్య సమృద్ధి కలిగియుండెను. ఇప్పుడు దీనికి సాహిత్యమేలేదు.

బ్రజభాష — ఇది గూడ పశ్చిమ భాషా సంప్రదాయమునకు చెందినదే. ఇది 15వ శతాబ్దమునుండి 19వ శతాబ్దమువరకు సాహిత్యమేలేదు.

ఖడీబోలి — ఇది గూడ పశ్చిమ భాషా సంప్రదాయమునకు చెందినదే. ఇది 15వ శతాబ్దమునుండి 19వ శతాబ్దమువరకు సాహిత్యమేలేదు.

బ్రజభాష